# CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034

**DEPARTMENT OF ELECTRONICS AND COMMUNICATION ENGINEERING**

---

## 3-Days Workshop on IoT Advancements using NodeMCU and Raspberrypi

Topic : IoT Advancements using NodeMCU and Raspberrypi

Dates : 12/02/2019 to 13/02/2019

Main Speakers : Ms. B.Satya Sravanthi,Trainer,
KINT Solutions pvt. Ltd.,Vijayawada

No. of Students Attended : 45 (III/IV B.Tech ECE-A students)



KINT Solutionsl trainer B. Satya Sravanthi addressing the students.




Explaining the concepts of NodeMCU

## ఐవోటీతో ఎలక్ట్రానిక్స్ పరికరాల వినియోగం

లాం(తాడికొండ) ఫిబ్రవరి 13: ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) అనే సాంకేతిక పరిజ్ఞానంతో ఎలక్ట్రానిక్స్ పరికరాల వినియోగాన్ని, నియంత్రణను సులభతరం చేయవచ్చునని కిన్ట్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెట్ ప్రతినిధి బీ.సత్యస్రవంతి అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై రెండు రోజులుగా వర్క్ షాపు నిర్వహిస్తున్న. బుధవారం ముగింపు సందర్భంగా విచ్చేసిన సత్యస్రవంతి మాట్లాడారు. ఐఓటీ ద్వారా రెండు, అంతకంటే ఎక్కువ పరికరాలను ఇంటర్నెట్ ద్వారా అనుసంధనాం చేయవచ్చు అన్నారు. ప్రతి రోజు వాడే ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, సాఫ్ట్‌వేర్‌లు, సెన్సర్లు తదితర పరికరాల సహాయంతో ఒక దానితో ఒకటి సాంకేతికంగా అనుసంధానించవచ్చునని తెలిపారు. పరికరాల్లోని సెన్సర్లు తాము గుర్తించిన సమాచారాన్ని ఇతర పరికరాలకు అందించి, పనులను విశ్లేషించి నిర్ణయాత్మక సర్వర్‌కుమ వివరాలను చేరవేస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సత్యసాయిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## ముగిసిన ఐవోటీ శిక్షణ తరగతులు

**లాం,(తాడికొండ),న్యూస్‌టుడే:** గత రెండు రోజులుగా లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై కిల్ట్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహిస్తున్న ఐవోటీ శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షకురాలు బి.సత్య స్రవంతి మాట్లాడుతూ నిత్య జీవితంలో వాడే ఎలక్ట్రానిక్స్ పరికరాల వినియోగాన్ని, నియంత్రణను సులభతరం చేయడంలో ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని తెలిపారు. దీని ద్వారా రెండు అంతకన్నా ఎక్కువ ఎలక్ట్రానిక్ పరికరాలను ఇంటర్నెట్ సహాయంతో అనుసంధానం చేయవచ్చునని, ఇతర వస్తువులకు సాఫ్ట్‌వేర్ సహాయంతో ఒకదానికొకటి సాంకేతికంగా అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ కార్యాక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఈసీఈ విభాగాధిపతి సత్యసాయిరామ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


Date : 14/02/2019 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY, THADIKONDA ) PageNo : Page 02




విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యస్రవంతి


ఆంధ్రజ్యోతి Thu, 14 February 2019
https://epaper.andhrajyothy.com/c/36706399


APSSDC trainer B. Naga Raju listening and clarifying doubts in the workshop